

నకిరేకల్ నియోజకవర్గ అభివృద్ధికి
అహర్నిశలు కృషి చేస్తున్న శాసన సభ్యులు
శ్రీ వేముల వీరేశం గారికి
జన్మదిన శుభాకాంక్షలు

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఉమ్మడి నల్లగొండ జిల్లా
ADVT Feature

నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం



- కాంగ్రెస్ పార్టీలో సంతోషంగా ఉన్నా
- మంత్రుల సహకారంతో అభివృద్ధి
- గత ప్రభుత్వంలో దగాపడ్డా
- కార్యకర్తలందరితో సమన్వయంగా పనిచేస్తా
- సమస్యలను తక్షణం పరిష్కరిస్తా
- మరింత మెరుగ్గా 'ఉద్దీపన'
- 'నవతెలంగాణ'తో ఎమ్మెల్యే వేముల వీరేశం

నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నిలిపేందుకు తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తా... అందుకు జిల్లా మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్ కుమార్‌రెడ్డి సహకారం తీసుకొని మరిన్ని నిధులు తీసుకొచ్చి నియోజకవర్గాన్ని ముందు వరుసలో నిలిపేందుకు కృషి చేస్తా.. గత ప్రభుత హయాంలో తాను దగాపడ్డాను. నన్ను నమ్ముకొని ఉన్న క్యాడర్ కూడా చాలా ఇబ్బందులు పడ్డారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో సంతోషంగా ఉన్నాం.. కొత్తపాత అనే భేదం లేకుండా కార్యకర్తలందరితో సమన్వయంతో పనిచేస్తా.. తన దృష్టికి వచ్చిన సమస్యను తక్షణం పరిష్కరించేందుకు కృషి చేస్తా అని నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం తెలిపారు. ఆయన జన్మదినం సందర్భంగా నవతెలంగాణ రామన్నపేట విలేకరి బూరుగు వెంకటేశ్‌కి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూ.

తరువాయి 2 లో..

నియోజకవర్గ సమగ్రాభివృద్ధే ధ్యేయం

మొదటిపేజీ తరువాయి...

కాంగ్రెస్ పార్టీలో ఈ ఆరునెలల ప్రయాణం ఎలా ఉంది?

కాంగ్రెస్ పార్టీ అంటేనే పుష్కలంగా ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ గల వందల సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర ఉన్న పార్టీ. విధానాలు అందరికీ ఆమోదయోగ్యంగా ఉంటాయి. నేను ఆ పార్టీలో ఉత్సాహంగా, సంతోషంగా పనిచేస్తున్నాను. పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో రాజకీయ నాయకుల పట్ల, ప్రజాస్వామ్యం పట్ల, ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేసే పోరాటయోధులపై ఆ ప్రభుత్వం తీవ్ర అణచివేత చర్యలను అమలు చేసింది. ఇది చాలా ధారుణం. తెలంగాణ రాష్ట్రం సాధించుకుందే స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు, నీళ్లు, నిధులు, ఉద్యోగ, ఉపాధి కోసం.

ఉద్యమంలో ఆదేశాలిచ్చిన మీరు ఇప్పుడు ఆదేశాలకు అనుగుణంగా పనిచేస్తుంటే ఎట్లా ఉంది?

ఆదేశాలు ఎవరిచ్చినా, ఎవరు స్వీకరించినా బాధ్యతాయుతంగా పని చేసే వాడికి అల్టిమేట్‌గా ప్రజలు ముఖ్యం. ప్రజా సమస్యల పరిష్కారం ముఖ్యం. ఉద్యమం నుండి వచ్చాను కాబట్టి ఏ స్థాయి అయినా ఒకటే. ఆదేశాలకు అనుగుణంగా నడవడమే నిజమైన ప్రజానాయకుడి కర్తవ్యం.

నియోజకవర్గమే కాకుండా ఇతర ప్రాంతాల ప్రజలు మీ పట్ల అపారమైన అభిమానం కలిగి ఉండడానికి కారణం..?

తెలంగాణ ఉద్యమంలో, గత ప్రభుత్వంలో అందరం కలిసి కొనసాగాం. 2019లో నేను ఓడిపోయిన తర్వాత నాకు జరిగిన అన్యాయం, నేను పడ్డ ఇబ్బంది అందరూ ప్రత్యక్షంగా గమనించారు. నా కోసం వారు కూడా ఇబ్బందులు, బాధలు పడ్డారు. కష్టాలను అనుభవిస్తూనే ఒకరికొకరం ధైర్యం చెప్పుకుంటూ ఆత్మవిస్వాసంతో, కమిట్‌మెంట్‌తో పనిచేయడం వల్ల ఈ అనుబంధం ఏర్పడింది. అది అలాగే కొనసాగుతూ వచ్చింది. నేను రాజకీయ నిర్ణయం తీసుకున్నప్పుడు కూడా ఈ నియంతత్వమైన పోకడలు పోవాలి అంటే శక్తివంతమైన రేవంత్‌రెడ్డి నాయకత్వం తప్ప మరో మార్గం లేదని నిర్ణయించుకున్నాము. ఆ పార్టీలో చేరడానికి కూడా సమిష్టి నిర్ణయంతో ముందడుగు వేసాం.

గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ కొత్త, పాత నాయకుల మధ్య కొంత గ్యాప్ ఉంది. దానిని ఎలా సమన్వయం చేస్తున్నారు?

కొత్త, పాత అనేది ఏముండదు. కాంగ్రెస్ పార్టీలో కోఆర్డినేషన్ తో పనిచేస్తున్నాం. కొన్ని చోట్ల ఈ ప్రశ్న వస్తుంది. వారికి రాజకీయ అవగాహన కల్పించి అర్థం చేయిస్తున్నాము. వినకుండా మొండిగా ఉంటే ఓవర్‌కం చేస్తూ పోతున్నాం. కాంగ్రెస్ పార్టీ విధానాలు ముఖ్యం. ప్రతి నాయకుడిని, కార్యకర్తను గుర్తించుకుంటూ ముందుకు పోతున్నాం.

నియోజకవర్గంలోని మండలాల్లోని సమస్యలను పరిష్కరించేందుకు మీ ప్రణాళిక ఏమిటి?

ప్రతి మండలంలో సమస్యలు ఒకే రకంగా ఉంటాయి. కొన్ని ప్రాంతాలలో భిన్నమైన సమస్యలు ఉంటాయి. మంచినీరు, పారిశుధ్యం, వీధి దీపాలు, రోడ్లు ఇవన్నీ అన్నిచోట్ల ఉంటాయి. మరికొన్ని చోట్ల సాగునీటి కాలువలు, వైద్యం ఇతర సమస్యలు ఉంటాయి. వాటన్నిటిని ఒక ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకుంటాం. ప్రభుత్వం అందించే ఆర్థిక వనరులను సద్వినియోగం చేసుకుంటాం. అన్ని ప్రాంతాలలో అభివద్ధికి ప్రాముఖ్యతనిస్తూ ముందుకెళతాం.

గతంలో మాదిరిగా ఉద్దీపన కార్యక్రమం కొనసాగుతుందా?

ఉద్దీపన కార్యక్రమం మరింత మెరుగ్గా కొనసాగిస్తాం. ప్రతి మండలంలో ఒకటి, రెండు ఉన్నత పాఠశాలలను ఉద్దీపన కార్యక్రమం కింద ఎన్నిక చేసుకొని, అన్ని వసతులు కల్పిస్తూ మెరుగైన ఆంగ్ల మాధ్యమంలో విద్యను అందించడానికి ప్రణాళికను సిద్ధం చేస్తున్నాం. ఈ విద్యా సంవత్సరం నుండి దీనిని అమలు చేస్తాం.

గతంలో కంటే ఈసారి మరింత జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారని ప్రజల్లో చర్చ ఉంది నిజమేనా?

ఎప్పుడైనా బాధ్యతాయుతంగానే ఉన్నాను. బాధాతప్త హదయంతో వచ్చే ప్రతి ఒక్కరికి న్యాయం చేయడమే నా విధానం. నా శత్రువులు చేసిన విస్తతమైన అసత్య ప్రచారమే తప్ప నేను ఎక్కడ కూడా తప్పులు చేయలేదు. చెడు వ్యసనాలు కూడా నాకు లేవు. నా జీవితం నియోజకవర్గ ప్రజలందరికీ తెరిచిన పుస్తకం లాంటిది. ప్రజలు ఘోరంగా తిరస్కరించినా నా శత్రువు నాపై అవే అసత్య ఆరోపణలు చేస్తూనే ఉన్నారు. నా అభిమానుల పట్ల, కార్యకర్తల పట్ల, నాయకుల పట్ల కక్ష సాధింపుగా వ్యవహరిస్తున్నారు. ఆ శత్రువుకు రాజకీయ పరిజ్ఞానం లేదు. ఎన్నికలలో అంతిమం వరకు కొట్లాడకుండా మధ్యలోనే కాడెత్తేసిన పిరికిపంద.



మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీలోకి రావడానికి ప్రయత్నాలు చేస్తున్నారని చర్చ సాగుతుంది నిజమేనా?

బిఆర్ఎస్ పార్టీ క్యాడరే ఆయనను నమ్మడం లేదు. నాయకత్వం ఆయన వెంట లేదు. గ్రామాల్లోకి వెళితే ఆయన వెంట వచ్చేవారే కనిపించడం లేదు. ప్రజాక్షేత్రంలో అన్ని రకాల నిర్వీర్యమైన ఆ పిరికిపందను ఎవరైనా ఆదరిస్తారా? అది కేవలం భ్రమలు మాత్రమే. చర్చలు పెట్టడానికి తప్ప మరోటి లేదు.

కాంగ్రెస్ పార్టీ వైపు దేశ ప్రజలు చూస్తున్నారు. ప్రధానమంత్రి స్థాయిలో ఉన్న రాహుల్ గాంధీని కేటీఆర్, ఇతర నాయకులు దూషించడాన్ని ఎలా చూస్తారు?

త్యాగాల కుటుంబం నుంచి వచ్చిన రాహుల్ గాంధీని దూషించడం వారి అవివేకానికి నిదర్శనం. దేశం కోసం ఆ కుటుంబం చేసిన త్యాగం ముందు ఎవరెన్ని మాట్లాడినా ఆకాశంపై ఉమ్మివేసినట్టుగానే ఉంటుంది. దేశం మొత్తం యాత్రచేసిన ఆయన దేశ భవిష్యత్ కోసం ఓ విజన్‌తో ముందుకెళుతున్నారు. ఆయన్ను వీరు ఎంత దూషించినా ఏనుగు పోతుంటే కుక్కలు మొరిగినట్టుగానే ఉంటాది. ప్రజలు బీఆర్ఎస్‌ను ఘోరంగా తిరస్కరించినా వారికి ఇంకా బుద్దిరావడంలేదు.

జిల్లాలోని మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీనియర్ నాయకులు జానారెడ్డి, ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డిలతో మీ సమన్వయం ఎలా ఉంది?

నాకు వారితో పరిచయం ఎక్కువ లేకపోయినప్పటికీ వారందరితో మంచి సంబంధాలు ఉన్నాయి. వారితో సమన్వయం ఉంది. నన్ను అందరూ ఆదరిస్తున్నారు. అభిమానిస్తున్నారు. మర్యాదపూర్వకమైన అనుబంధము ఉంది. వీరందరి సహకారంతో నియోజకవర్గ సమగ్రాభివద్ధికి కషి చేయడానికి ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నాను.

వేముల వీరేశం కుటుంబ నేపథ్యం

వేముల వీరేశంది ప్రస్తుత తుంగతుర్తి నియోజకవర్గం శాలిగౌరారం మండలంలోని ఊట్కూరు గ్రామం. తల్లిదండ్రులు కొండయ్య, మల్లమ్మ. మధ్య తరగతి రైతు కుటుంబంలో జన్మించారు. ఐదుగురు అన్నదమ్ములు. 2001 జులై 1న పార్టీ ఆధ్వర్యంలో పుష్పను వివాహం చేసుకున్నారు. వీరికి ఇద్దరు సంతానం. కుమారుడు వేముల విపుల్‌కుమార్, కుమార్తె వినూత్న. పిల్లలు ఉన్నత చదువులు చదువుతున్నారు. వీరేశం ఒకటి నుండి ఐదో తరగతి వరకు ఊట్కూరు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో చదువుకున్నారు. ఆరో తరగతి నుండి 10వ తరగతి వరకు మాదారంకలాన్ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో చదువుకున్నారు. ఇంటర్మీడియేట్ అనంతరం ఏడేళ్లు అజ్ఞాత వాసానికి వెళ్లారు. ఎమ్మెల్యే అయిన తర్వాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ దూర విద్య ద్వారా డిగ్రీ, పీజీ పూర్తి చేశారు.

చిట్యాల ప్రజల మన్ననలు పొందుతున్న...

9వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ బెల్లి సత్తయ్య

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల పట్టణానికి చెందిన 9వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ బెల్లి సత్తయ్య నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సహాయ సహకారాలతోటి, మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, మిత్రుల సహకారంతో కౌన్సిలర్‌గా వార్డు ప్రజల మన్నలను పొందటమే కాకుండా ఆయన చేస్తున్న సేవా కార్యక్రమాలకు చిట్యాల పట్టణ ప్రజల అందరి ఆశీస్సులు పొందారు. బెల్లి సత్తయ్య చేస్తున్న సేవా కార్యక్రమాలకు ఉదాహరణగా నవతెలంగాణ కొన్నింటిని మీ ముందు ఉంచే ప్రయత్నం చేస్తున్నది. తెలంగాణ రాష్ట్రం కోసం ప్రజలు చేస్తున్న ఉద్యమాన్ని చూసి ఆకర్షితుడై తెలంగాణ ఉద్యమంలో పాల్గొని, తెలంగాణ ఏర్పడిన తర్వాత 2014 నుండి 2018 వరకు నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం నాయకత్వంలో చిట్యాల పట్టణానికి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షునిగా పని చేసి ప్రజల మన్నలను పొందే అవకాశం కల్పించిన శాసనసభ్యులు వేముల వీరేశంకు కతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. ఎమ్మెల్యే సహకారంతో సుమారు నాలుగు సంవత్సరాల పాటు చిట్యాల గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గా పనిచేసి పాఠకుల సౌకర్యార్థం ఎమ్మెల్యే వేముల వీరేశం సహాయ సహకారాలతోటి గ్రంథాలయ భవనాన్ని నిర్మించారు. అందులో పుస్తకాలు భద్రపరుచుటకు ఐదు గ్లాస్ బీరువాలను దాతల సహకారం తోటి ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే పాఠకులకు చదువుకోవడానికి టేబుల్లు, ఫ్యాన్లు దాతల సహకారంతో ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతి సంవత్సరము సాంస్కృతిక కార్యక్రమాలను జిల్లాలలో ఎక్కడ లేని విధంగా కార్యక్రమాలను ఏర్పాటు చేసి అందరికీ పెద్దల ద్వారా బహుమతులు అందజేయడం జరిగింది. మండలంలోని గవర్నమెంట్ స్కూల్లో చదువుతూ ప్రతిభ ఉన్న ప్రతి ఒక్కరికి వ్యాసరచన, వక్తత్వ పోటీలు నిర్వహించి వారికి బహుమతులు అందజేయడం జరిగింది. అలాగే కరోనా టైంలో ఇంటింటికి నిత్యావసర సరుకులు అందజేయడం , కరోనా వచ్చిన వారికి టాబ్లెట్స్, వాటర్ సదుపాయం ఏర్పాటు చేయడం జరిగింది. వారు అధైర్య పడకుండా ధైర్యాన్ని నింపి వారి ప్రాణాలను కాపాడడం జరిగింది. చిట్యాల మున్సిపాలిటీ ఏర్పడిన తర్వాత తొమ్మిదవ వార్డు కౌన్సిలర్ గా గెలుపొందిన తర్వాత మున్సిపల్ ,ఔనుకమపఖ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి సహాయ సహకారాలతో వార్డులో సీసీ రోడ్లు, మోరీలను నిర్మించడం జరిగింది. పేద విద్యార్థులకు ప్లేట్లు పంచడం, అనాధ పిల్లలకు, వద్ధాశ్రమంలో ఉంటున్న వారికి భోజనాలు ఏర్పాటు చేయడం, పండ్లు పంపిణీ చేయడం జరిగింది. అనాధ శవాలకు అన్ని తానై దహన సంస్కారాలు నిర్వహించినాను అన్నారు. చిట్యాల మున్సిపాలిటీలో ఎల్వోసీలను, సీఎం రిలీఫ్ ఫండ్స్‌ను దగ్గరుండి ఎమ్మెల్యే వేముల వీరేశం సహకారంతోటి ఇప్పించడం జరిగింది. అలాగే ఎమ్మెల్యే సహకారంతోటి చిట్యాలలోని ముత్యాలమ్మగూడెంలో యాదవ సంఘం భవనము 5 లక్షలతో నిర్మించడం జరిగింది. భవిష్యత్తులో ఎమ్మెల్యే వేముల వీరేశం సహకారంతోటి ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని కౌన్సిలర్ బెల్లి సత్తయ్య అన్నారు.



సాగునీటిరంగంలో ఎనలేని కృషి

తొలిదఫా ఎమ్మెల్యేగా ఎన్నికైన ఐదేళ్లలో తన పాలనా కాలంలో సంక్షేమం, అభివృద్ధి ఈ రెండింటి కోసం దాదాపు 3800 కోట్ల రూపాయలు నియోజకవర్గం వ్యాప్తంగా ఖర్చు చేశారు. తన కాలంలో మూసీ ప్రక్షాళనలో భాగంగా ఈ నియోజకవర్గ ప్రాంత రైతులకు సాగునీరందించాలనే లక్ష్యంతో అనాదిగా ఉన్న తూములు, తుప్పు పట్టిన గేట్ల స్థానంలో కొత్తగేట్లను బిగింపజేశారు. శిథిలావస్థలో ఉన్న చెరువు కట్టలను, కాల్వలను పటిష్ట పరిచేలా చర్యలు తీసుకున్నారు. కాల్వ చివరి రైతులకు కూడా నీరందేలా కృషి చేశారు. నార్కట్‌పల్లి, చిట్యాల, రామన్నపేట, కట్టంగూర్, నకిరేకల్, శాలిగౌరారం మండలాలకు ఉపయోగపడే బ్రాహ్మణ వెల్లెంల ఉదయ సముద్రం ప్రాజెక్టు నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకు సంబంధిత మంత్రిత్వ శాఖ ద్వారా నిధులు మంజూరు చేయించారు. పనులు వేగవంతం చేసేందుకు కృషి చేశారు. ధర్మారెడ్డి కాలువ, పిలాయిపల్లి కాలువ, బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టులకు రూ.200కోట్లు కేటాయించగా తన పాలనా కాలంలోనే నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి.

నియోజకవర్గంలో మిగిలిపోయిన పనులు

పిలాయిపల్లి ధర్మారెడి కాలువ, ఎర్రకాలువ పనులు, చెక్ డ్యాంలు, మూసీ కాలువ ఆధునీకరణ, అయిటి పాముల లిఫ్టు, తహశీల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయాలు, డిగ్రీ కాలేజీ మంజూరు, ఎస్సీ కమ్యూనిటీహాలు, మినీ ట్యాంక్‌బండ్ పనులు, 100 పడకల ఆసుపత్రి నిర్మాణం, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం, కట్టంగూర్, కేతేపల్లి, రామన్నపేట, నార్కట్‌పల్లి జాతీయ రహదారి వెంబడి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు, సర్వీసు రోడ్లు, అండర్‌పాస్‌లు, మార్కెట్ సబ్ యార్డులు, నార్కెట్‌పల్లి పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరైంది కానీ ప్రారంభం కాలేదు. మినీ స్టేడియం నిర్మాణం, నార్కట్‌పల్లి పెద్దచెరువులో మినీ ట్యాంక్‌బండ్ నిర్మాణం చేపట్టాల్సి ఉంది.

నియోజకవర్గానికి నిధుల వరద

రూ.3,800 కోట్లతో అభివృద్ధి పనులు

నవతెలంగాణ-రామన్నపేట

నకిరేకల్ ఎమ్మెల్యేగా పనిచేసిన వేముల వీరేశం 2014 నుండి 2018 వరకు 4 సంవత్సరాల 3 నెలల కాలంలో 3800 కోట్ల రూపాయలతో నియోజకవర్గంలో నిధుల వరద పారించారు. ఈ నిధులతో నియోజకవర్గం వ్యాప్తంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. మచ్చుకు కొన్ని...

- 19 కోట్ల 50 లక్షల రూపాయలతో మూసి ప్రాజెక్టు ఆధునీకరణ
- 65 కోట్ల రూపాయలతో మూసి ఎడమ, కుడి కాలువల ఆధునీకరణ
- 95 లక్షల రూపాయలతో మూసి ఎడమ, కుడి కాలువల మరమ్మతులు
- పిల్లాయిపల్లి, ధర్మారెడ్డి కాలువలకు రూ.155 కోట్లు
- బ్రహ్మణ వెల్లంల ప్రాజెక్టు కు రూ.335 కోట్లు
- అయిటిపాముల లిఫ్ట్ ఇరిగేషన్ మంజూరికి రూ.111 కోట్లు
- నిమ్మ మార్కెట్ యార్డు నిర్మాణం కోసం రూ.3 కోట్ల 50 లక్షలు
- రూ.7కోట్ల రూపాయలతో ఆసిఫ్ నహర్ కాలువపై బ్రిడ్జిలు
- నకిరేకల్ పట్టణంలోని మినీ ట్యాంకు బాండ్ నిర్మాణం కోసం రూ.5.52కోట్లు
- విద్య వైద్యం మౌలిక సదుపాయాల కల్పన కోసం రూ.10 కోట్లు
- మార్కెట్, గోదాములు నిర్మాణం కోసం రూ.10 కోట్లు
- నకిరేకల్ పట్టణంలోని జూనియర్ కళాశాలకి రూ.2 కోట్ల 25 లక్షలు
- కోటి రూపాయలతో నకిరేకల్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నిర్మాణం
- నకిరేకల్ పట్టణంలోని రిజిస్ట్రేషన్ భవన నిర్మాణం కోసం రూ.68 లక్షలు
- నకిరేకల్ పట్టణంలో జెడ్పీహై స్కూల్ కి రూ.55 లక్షలు
- కోటితో కేసీఆర్ కిట్స్
- మిషన్ భగీరథకు రూ.103 కోట్లు
- మిషన్ కాకతీయకు రూ.41 కోట్లు
- రూ.53 కోట్లతో పంచాయతీ రాజ్ రోడ్లు
- ఆర్ అండ్ బీ రోడ్లకు రూ.48 కోట్లు
- బ్రిడ్జ్, చెక్ డ్యాం రూ.16 కోట్లు
- గ్రామీణ సి సి రోడ్లకు రూ.35 కోట్లు
- కమ్యూనిటీ హాల్ కోసం రూ.6 కోట్లు
- గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణం కోసం రూ.3.50 కోట్లు
- అంగన్వాడీ కేంద్రాల నిర్మాణం కోసం రూ.2.60కోట్లు
- డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం కోసం రూ.74 కోట్లు
- విద్యుత్ రంగానికి రూ. 32 కోట్లు
- వ్యవసాయ యాంత్రీకరణ కోసం రూ.161 కోట్లు
- ఆసరా పింఛన్ల కోసం రూ.172 కోట్లు
- కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ కోసం రూ.16 కోట్లు
- రూ.7 కోట్లతో ముఖ్యమంత్రి సహాయ నిధులు
- సబ్సిడీ గొర్రెలు, చేపలకు రూ.70 కోట్లు
- 18 కోట్లతో ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్ లోన్
- ప్రభుత్వం పత్తి, ధాన్యం కొనుగోలు చేయడం ద్వారా రైతులకు లభించిన ఆదాయం రూ.746 కోట్లు
- రైతులకు, రుణమాఫీ ప్రమాద బీమా ప్రీమియం ద్వారా రూ.232 కోట్లు
- రూ.237 కోట్లతో మహిళా సంఘాలకు బ్యాంకు రుణాలు
- రూ.30 కోట్లతో వ్యక్తిగత మరుగుదొడ్లు, ఇంకుడుగుంతల నిర్మాణం
- రూ.45 కోట్ల రూపాయలతో ఇతర సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారు.

ధర్మారెడ్డిపల్లి కాలువలో ... ముమ్మరంగా పూడికతీత పనులు

- రైతుల కోరిక మేరకు రెండు హిటాచీలను ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే వేముల
- కృతజ్ఞతలు తెలుపుతున్న స్థానిక రైతులు





నవతెలంగాణ-రామన్నపేట

కుంటలు, చెరువులు నింపడానికి ధర్మారెడ్డిపల్లి కాలువలో రెండు హిటాచి యంత్రాలతో ముమ్మరంగా పూటికతీత పనులు కొనసాగుతున్నాయి. ధర్మారెడ్డిపల్లి కాల్వలో మండలంలోని వెల్లంకి గ్రామ పై భాగము నుండి కాలువలో పేరుకుపోయిన చెత్త చెదారంతో పాటు సన్నగా ఉన్న కాలువను వెడల్పు చేస్తూ, తొవ్వుతూ సాగు నీరు సులభంగా కిందికి ప్రవహించడానికి యంత్రాలతో పనులు కొనసాగిస్తున్నారు. రానున్న నాలుగు ఐదు రోజుల్లో కాలువలో పూర్తిస్థాయిలో సాగు నీటిని ప్రవహింపజేసి చెరువులు కుంటలు నింపుతూ భూగర్భ జలాన్ని పెంచాలన్న ఉద్దేశంతో స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం తన సొంత నిధులతో యంత్రాలను ఏర్పాటు చేశారు. రెండు యంత్రాలను మీకు అందిస్తున్నానని కాలువ మరమ్మతులు, కూడికతీత పనులు చేసుకుని నీటిని ప్రవహింప చేసేలాగా దగ్గరుండి పనులు చేయించుకోవాలని రైతులకు సూచించారు. దీంతో మండల కేంద్రానికి చెందిన కిసాన్ సెల్ అధ్యక్షులు బర్ల స్వామి నిరంతరం రాత్రి, పగలు అనేది లేకుండా యంత్రాల వెంట ఉంటూ కాల్వ పనులను చేయిస్తూ, యంత్రాలను అడిగిన వెంటనే అందజేసిన ఎమ్మెల్యే వేముల వీరేశం కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. వెల్లంకి పైభాగం నుండి సిరిపురం రామన్నపేట సరిహద్దు వరకు పూర్తిగా పనులు పూర్తయ్యాయని, రానున్న రెండు రోజుల్లో రామన్నపేట చెరువుకు నీరు చేరుకుంటుందని ఈ సందర్భంగా స్వామి తెలిపారు.

కుటుంబం కంటే జనమే ముఖ్యమనే ప్రజానాయకుడు వేముల

- సమ సమాజ స్థాపన ఆయన ధ్యేయం
- మత్స్యశాఖ మాజీ రాష్ట్ర డైరెక్టర్ జినుకల ప్రభాకర్

నవతెలంగాణ-రామన్నపేట



కుటుంబం కంటే జనమే ముఖ్యమనే అతి కొద్దిమంది నాయకులలో ఎమ్మెల్యే వేముల వీరేశం ఒకరని స్పష్టంగా చెప్పవచ్చు. చిన్నతనము నుండే సామాజిక స్పృహ ఉండి సమ సమాజ స్థాపన కోసం అడవి బాట పట్టి అనేక ప్రజా పోరాటాలు నిర్వహిస్తూ అగ్రశ్రేణి నాయకుడిగా ఎదిగారు. అనంతరం జన జీవన స్రవంతిలోకి వచ్చారు. ఉవ్వెత్తున సాగుతున్న ప్రత్యేక తెలంగాణ సాధన పోరాటంలో పాల్గొని పోరాటాల చరిత్ర ఉన్న నకిరేకల్ గడ్డకు రాష్ట్రస్థాయిలో మరింత మంచి గుర్తింపును తెచ్చారు. క్రమశిక్షణకు, నిబద్ధతకు మారుపేరుగా ఉంటూ చిత్త శుద్ధితో పని చేస్తూ నియోజకవర్గ, జిల్లా ప్రజల అభిమానాన్ని మనలను పొందారు. పరాజయం పాలై ఎన్నో అవమానాలకు, అసమానాలకు గురైన ఓర్పుతో, నేర్పుతో తనకున్న సేవా తత్పరతతో పదవిలో ఉన్నా, లేకున్నా నిరంతరం ప్రజాసేవ చేస్తూనే వచ్చారు. ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా వైరస్ మహమ్మారి విజృంభిస్తున్న సమయంలో తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సేవ చేసిన వైనం మనందరికీ తెలుసు. ఉద్దీపన అని ఒక వినూతన కార్యక్రమాన్ని తీసుకువచ్చి తనకున్న ఆర్థిక వనరులతో గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల మాధ్యమంలో విద్యను బోధించి ఎంతో మందిని ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దిన ఘనత అయినది. ఇప్పటికీ బాధల్లో ఉన్నవారికి ఆర్థిక సహాయం అందిస్తూ, అవగాహన కల్పిస్తూ, జాబ్ మేళాలను నిర్వహిస్తూ నిరుద్యోగ యువతకు ఉపాధిమార్గం చూపిన మార్గదర్శి అతను ఆయన సేవలు, సేవాగుణం, క్రమశిక్షణ నేటి యువతకు స్ఫూర్తిదాయకం. రానున్న రోజుల్లో ఆయన మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించి జిల్లా ప్రజలకు సేవ చేయాలని, శత పుట్టినరోజులు జరుపుకోవాలని కోరుకుంటున్నాను.ఆయన జన్మదినోత్సవాన్ని మనం ఘనంగా జరుపుకోవడం సంతోషదాయకం.

చిట్యాల మండలంలో వేముల వీరేశం చేసిన అభివృద్ధి పనులు



నవతెలంగాణ-చిట్యాలటౌన్

నకిరేకల్ శాసనసభ్యునిగా 2014 నుండి 2018 సంవత్సరం వరకు వేముల వీరేశం నాలుగు సంవత్సరాల ఆరు నెలల కాలంలో చిట్యాల మండలంలోఅనేక అభివృద్ధి పనులు చేశారు. చెరువుల మరమ్మతుకు మిషన్ కాకతీయ పథకం ద్వారా 2014- 15 సంవత్సరం మొదటి దశలో 22 చెరువులకు మూడు కోట్ల 30 లక్షలు రూపాయలతో మరమ్మతులు చేశారు. 2015 -16 వ సంవత్సరం రెండవ దశలో 22 చెరువులకు కోటీ 78 లక్షల రూపాయల ఖర్చుతో మరమ్మతులు చేశారు. 2016- 17 వ సంవత్సరం మూడవ దశలో 16 చెరువులకు నాలుగు కోట్ల 45 లక్షల రూపాయలు మరమ్మతులు చేశారు. 2017- 18 నాలుగవ దశలో 8 చెరువులకు 95 లక్షల రూపాయలతో మరమ్మత్తులు చేశారు. మండలంలోని పిట్టంపల్లి ,చిన్నకాపర్తి, సుంకనపల్లి గ్రామపంచాయతీ కార్యాలయాలను 36 లక్షల రూపాయలతో నిర్మించారు. చిట్యాల పట్టణ కేంద్రంలో స్త్రీ శక్తి భవనాని కి అదనంగా ఏడు లక్షల రూపాయలను కేటాయించారు. చిట్యాల మండల కేంద్రంతో పాటు గుండ్రంపల్లి గ్రామంలో మార్కెట్ గోదాములను ఏర్పాటు చేశారు. చిట్యాల పట్టణ కేంద్రంలో 240 డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు శంకుస్థాపన చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని వెంకటాపురం నుండి నెరడ గ్రామపంచాయతీ పరిధిలోని గొల్లోని బావి వరకు ఐదు లక్షల రూపాయల వ్యయంతో సాగర్ వాటర్ పైప్ లైన్ ఏర్పాటు చేయడం జరిగింది. చిట్యాల పట్టణ కేంద్రం నుండి సుందరయ్య నగర్ కాలనీ వరకు ఐదు లక్షల రూపాయల వ్యయంతో సాగర్ వాటర్ పైప్ లైన్ ఏర్పాటు చేశారు . చిట్యాల పట్టణ కేంద్రంలో 4 లక్షల రూపాయల వ్యయంతో గ్రంథాలయ భవన నిర్మాణం చిట్యాల పట్టణంలో ముత్యాలమ్మ గూడెంలో ఐదు లక్షల వ్యయంతో యాదవ సంఘ భవనం నిర్మించారు. చిట్యాల మండలంలో మొత్తం 6103 మంది లబ్ధిదారులకు 65 లక్షల 47 వేల 500 రూపాయలు చెల్లించారు వీరిలో వృద్ధాప్య పెన్షన్లు 2493 మంది, వితంతు పెన్షన్లు 2105 మంది, వికలాంగుల పెన్షన్లు 889 మంది, గీత కార్మికుల పెన్షన్లు 446 మంది, చేనేత కార్మికుల పెన్షన్లు 160 మంది లబ్ధిదారులుగా ఉన్నారు ఇవి కాకుండా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా లబ్ధి పొందిన వారు ఉన్నారు. నూతనంగా తిరిగి ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత చిట్యాల పట్టణ కేంద్రం 25 లక్షల వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.























ఎమ్మెల్యే వేముల వీరేశం నిర్వహించిన కార్యక్రమాలు







నియోజకవర్గానికి నిధుల వరద రూ.3,800 కోట్లతో అభివృద్ధి పనులు

నవతెలంగాణ-రామన్నపేట

నకిరేకల్ ఎమ్మెల్యేగా పనిచేసిన వేముల వీరేశం 2014 నుండి 2018 వరకు 4 సంవత్సరాల 3 నెలల కాలంలో 3800 కోట్ల రూపాయలతో నియోజకవర్గంలో నిధుల వరద పారించారు. ఈ నిధులతో నియోజకవర్గం వ్యాప్తంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. మచ్చుకు కొన్ని...

- 19 కోట్ల 50 లక్షల రూపాయలతో మూసి ప్రాజెక్టు ఆధునీకరణ
- 65 కోట్ల రూపాయలతో మూసి ఎడమ, కుడి కాలువల ఆధునీకరణ
- 95 లక్షల రూపాయలతో మూసి ఎడమ, కుడి కాలువల మరమ్మతులు
- పిల్లాయిపల్లి, ధర్మారెడ్డి కాలువలకు రూ.155 కోట్లు
- బ్రహ్మణ వెల్లంల ప్రాజెక్టు కు రూ.335 కోట్లు
- అయిటిపాముల లిఫ్ట్ ఇరిగేషన్ మంజూరికి రూ.111 కోట్లు
- నిమ్మ మార్కెట్ యార్డు నిర్మాణం కోసం రూ.3 కోట్ల 50 లక్షలు
- రూ.7కోట్ల రూపాయలతో ఆసిఫ్ నహర్ కాలువపై బ్రిడ్జిలు
- నకిరేకల్ పట్టణంలోని మినీ ట్యాంకు బాండ్ నిర్మాణం కోసం రూ.5.52కోట్లు
- విద్య వైద్యం మౌలిక సదుపాయాల కల్పన కోసం రూ.10 కోట్లు
- మార్కెట్, గోదాములు నిర్మాణం కోసం రూ.10 కోట్లు
- నకిరేకల్ పట్టణంలోని జూనియర్ కళాశాలకి రూ.2 కోట్ల 25 లక్షలు
- కోటి రూపాయలతో నకిరేకల్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నిర్మాణం
- నకిరేకల్ పట్టణంలోని రిజిస్ట్రేషన్ భవన నిర్మాణం కోసం రూ.68 లక్షలు
- నకిరేకల్ పట్టణంలో జెడ్పీహై స్కూల్ కి రూ.55 లక్షలు
- కోటితో కేసీఆర్ కిట్స్
- మిషన్ భగీరథకు రూ.103 కోట్లు
- మిషన్ కాకతీయకు రూ.41 కోట్లు
- రూ.53 కోట్లతో పంచాయతీ రాజ్ రోడ్లు
- ఆర్ అండ్ బీ రోడ్లకు రూ.48 కోట్లు
- బ్రిడ్జ్, చెక్ డ్యాం రూ.16 కోట్లు
- గ్రామీణ సి సి రోడ్లకు రూ.35 కోట్లు
- కమ్యూనిటీ హాల్ కోసం రూ.6 కోట్లు
- గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణం కోసం రూ.3.50 కోట్లు
- అంగన్వాడీ కేంద్రాల నిర్మాణం కోసం రూ.2.60కోట్లు
- డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం కోసం రూ.74 కోట్లు
- విద్యుత్ రంగానికి రూ. 32 కోట్లు
- వ్యవసాయ యాంత్రీకరణ కోసం రూ.161 కోట్లు
- ఆసరా పింఛన్ల కోసం రూ.172 కోట్లు
- కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ కోసం రూ.16 కోట్లు
- రూ.7 కోట్లతో ముఖ్యమంత్రి సహాయ నిధులు
- సబ్సిడీ గొర్రెలు, చేపలకు రూ.70 కోట్లు
- 18 కోట్లతో ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్ లోన్
- ప్రభుత్వం పత్తి, ధాన్యం కొనుగోలు చేయడం ద్వారా రైతులకు లభించిన ఆదాయం రూ.746 కోట్లు
- రైతులకు, రుణమాఫీ ప్రమాద బీమా ప్రీమియం ద్వారా రూ.232 కోట్లు
- రూ.237 కోట్లతో మహిళా సంఘాలకు బ్యాంకు రుణాలు
- రూ.30 కోట్లతో వ్యక్తిగత మరుగుదొడ్లు, ఇంకుడుగుంతల నిర్మాణం
- రూ.45 కోట్ల రూపాయలతో ఇతర సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారు.

ధర్మారెడ్డిపల్లి కాలువలో ... ముమ్మరంగా పూడికతీత పనులు

- రైతుల కోరిక మేరకు రెండు హిటాచీలను ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే వేముల
- కృతజ్ఞతలు తెలుపుతున్న స్థానిక రైతులు





నవతెలంగాణ-రామన్నపేట

కుంటలు, చెరువులు నింపడానికి ధర్మారెడ్డిపల్లి కాలువలో రెండు హిటాచి యంత్రాలతో ముమ్మరంగా పూటికతీత పనులు కొనసాగుతున్నాయి. ధర్మారెడ్డిపల్లి కాల్వలో మండలంలోని వెల్లంకి గ్రామ పై భాగము నుండి కాలువలో పేరుకుపోయిన చెత్త చెదారంతో పాటు సన్నగా ఉన్న కాలువను వెడల్పు చేస్తూ, తొవ్వుతూ సాగు నీరు సులభంగా కిందికి ప్రవహించడానికి యంత్రాలతో పనులు కొనసాగిస్తున్నారు. రానున్న నాలుగు ఐదు రోజుల్లో కాలువలో పూర్తిస్థాయిలో సాగు నీటిని ప్రవహింపజేసి చెరువులు కుంటలు నింపుతూ భూగర్భ జలాన్ని పెంచాలన్న ఉద్దేశంతో స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం తన సొంత నిధులతో యంత్రాలను ఏర్పాటు చేశారు. రెండు యంత్రాలను మీకు అందిస్తున్నానని కాలువ మరమ్మతులు, కూడికతీత పనులు చేసుకుని నీటిని ప్రవహింప చేసేలాగా దగ్గరుండి పనులు చేయించుకోవాలని రైతులకు సూచించారు. దీంతో మండల కేంద్రానికి చెందిన కిసాన్ సెల్ అధ్యక్షులు బర్ల స్వామి నిరంతరం రాత్రి, పగలు అనేది లేకుండా యంత్రాల వెంట ఉంటూ కాల్వ పనులను చేయిస్తూ, యంత్రాలను అడిగిన వెంటనే అందజేసిన ఎమ్మెల్యే వేముల వీరేశం కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. వెల్లంకి పైభాగం నుండి సిరిపురం రామన్నపేట సరిహద్దు వరకు పూర్తిగా పనులు పూర్తయ్యాయని, రానున్న రెండు రోజుల్లో రామన్నపేట చెరువుకు నీరు చేరుకుంటుందని ఈ సందర్భంగా స్వామి తెలిపారు.

కుటుంబం కంటే జనమే ముఖ్యమనే ప్రజానాయకుడు వేముల

- సమ సమాజ స్థాపన ఆయన ధ్యేయం
- మత్స్యశాఖ మాజీ రాష్ట్ర డైరెక్టర్ జినుకల ప్రభాకర్



నవతెలంగాణ-రామన్నపేట

కుటుంబం కంటే జనమే ముఖ్యమనే అతి కొద్దిమంది నాయకులలో ఎమ్మెల్యే వేముల వీరేశం ఒకరని స్పష్టంగా చెప్పవచ్చు. చిన్నతనము నుండే సామాజిక స్పృహ ఉండి సమ సమాజ స్థాపన కోసం అడవి బాట పట్టి అనేక ప్రజా పోరాటాలు నిర్వహిస్తూ అగ్రశ్రేణి నాయకుడిగా ఎదిగారు. అనంతరం జన జీవన స్రవంతిలోకి వచ్చారు. ఉవ్వెత్తున సాగుతున్న ప్రత్యేక తెలంగాణ సాధన పోరాటంలో పాల్గొని పోరాటాల చరిత్ర ఉన్న నకిరేకల్ గడ్డకు రాష్ట్రస్థాయిలో మరింత మంచి గుర్తింపును తెచ్చారు. క్రమశిక్షణకు, నిబద్ధతకు మారుపేరుగా ఉంటూ చిత్త శుద్ధితో పని చేస్తూ నియోజకవర్గ, జిల్లా ప్రజల అభిమానాన్ని మనలను పొందారు. పరాజయం పాలై ఎన్నో అవమానాలకు, అసమానాలకు గురైన ఓర్పుతో, నేర్పుతో తనకున్న సేవా తత్పరతతో పదవిలో ఉన్నా, లేకున్నా నిరంతరం ప్రజాసేవ చేస్తూనే వచ్చారు. ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా వైరస్ మహమ్మారి విజృంభిస్తున్న సమయంలో తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సేవ చేసిన వైనం మనందరికీ తెలుసు. ఉద్దీపన అని ఒక వినూతన కార్యక్రమాన్ని తీసుకువచ్చి తనకున్న ఆర్థిక వనరులతో గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల మాధ్యమంలో విద్యను బోధించి ఎంతో మందిని ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దిన ఘనత అయినది. ఇప్పటికీ బాధల్లో ఉన్నవారికి ఆర్థిక సహాయం అందిస్తూ, అవగాహన కల్పిస్తూ, జాబ్ మేళాలను నిర్వహిస్తూ నిరుద్యోగ యువతకు ఉపాధిమార్గం చూపిన మార్గదర్శి అతను ఆయన సేవలు, సేవాగుణం, క్రమశిక్షణ నేటి యువతకు స్ఫూర్తిదాయకం. రానున్న రోజుల్లో ఆయన మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించి జిల్లా ప్రజలకు సేవ చేయాలని, శత పుట్టినరోజులు జరుపుకోవాలని కోరుకుంటున్నాను.ఆయన జన్మదినోత్సవాన్ని మనం ఘనంగా జరుపుకోవడం సంతోషదాయకం.

చిట్యాల మండలంలో వేముల వీరేశం చేసిన అభివృద్ధి పనులు



నవతెలంగాణ-చిట్యాలటౌన్

నకిరేకల్ శాసనసభ్యునిగా 2014 నుండి 2018 సంవత్సరం వరకు వేముల వీరేశం నాలుగు సంవత్సరాల ఆరు నెలల కాలంలో చిట్యాల మండలంలోఅనేక అభివృద్ధి పనులు చేశారు. చెరువుల మరమ్మతుకు మిషన్ కాకతీయ పథకం ద్వారా 2014- 15 సంవత్సరం మొదటి దశలో 22 చెరువులకు మూడు కోట్ల 30 లక్షలు రూపాయలతో మరమ్మతులు చేశారు. 2015 -16 వ సంవత్సరం రెండవ దశలో 22 చెరువులకు కోటీ 78 లక్షల రూపాయల ఖర్చుతో మరమ్మతులు చేశారు. 2016- 17 వ సంవత్సరం మూడవ దశలో 16 చెరువులకు నాలుగు కోట్ల 45 లక్షల రూపాయలు మరమ్మతులు చేశారు. 2017- 18 నాలుగవ దశలో 8 చెరువులకు 95 లక్షల రూపాయలతో మరమ్మత్తులు చేశారు. మండలంలోని పిట్టంపల్లి ,చిన్నకాపర్తి, సుంకనపల్లి గ్రామపంచాయతీ కార్యాలయాలను 36 లక్షల రూపాయలతో నిర్మించారు. చిట్యాల పట్టణ కేంద్రంలో స్త్రీ శక్తి భవనాని కి అదనంగా ఏడు లక్షల రూపాయలను కేటాయించారు. చిట్యాల మండల కేంద్రంతో పాటు గుండ్రంపల్లి గ్రామంలో మార్కెట్ గోదాములను ఏర్పాటు చేశారు. చిట్యాల పట్టణ కేంద్రంలో 240 డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు శంకుస్థాపన చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని వెంకటాపురం నుండి నెరడ గ్రామపంచాయతీ పరిధిలోని గొల్లోని బావి వరకు ఐదు లక్షల రూపాయల వ్యయంతో సాగర్ వాటర్ పైప్ లైన్ ఏర్పాటు చేయడం జరిగింది. చిట్యాల పట్టణ కేంద్రం నుండి సుందరయ్య నగర్ కాలనీ వరకు ఐదు లక్షల రూపాయల వ్యయంతో సాగర్ వాటర్ పైప్ లైన్ ఏర్పాటు చేశారు . చిట్యాల పట్టణ కేంద్రంలో 4 లక్షల రూపాయల వ్యయంతో గ్రంథాలయ భవన నిర్మాణం చిట్యాల పట్టణంలో ముత్యాలమ్మ గూడెంలో ఐదు లక్షల వ్యయంతో యాదవ సంఘ భవనం నిర్మించారు. చిట్యాల మండలంలో మొత్తం 6103 మంది లబ్ధిదారులకు 65 లక్షల 47 వేల 500 రూపాయలు చెల్లించారు వీరిలో వృద్ధాప్య పెన్షన్లు 2493 మంది, వితంతు పెన్షన్లు 2105 మంది, వికలాంగుల పెన్షన్లు 889 మంది, గీత కార్మికుల పెన్షన్లు 446 మంది, చేనేత కార్మికుల పెన్షన్లు 160 మంది లబ్ధిదారులుగా ఉన్నారు ఇవి కాకుండా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా లబ్ధి పొందిన వారు ఉన్నారు. నూతనంగా తిరిగి ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత చిట్యాల పట్టణ కేంద్రం 25 లక్షల వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.





















ఎమ్మెల్యే వేముల వీరేశం నిర్వహించిన కార్యక్రమాలు









వీరేశం ఆశీస్సులతో అంతటి నరసింహ స్వచ్ఛంద సేవలు



నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతటి పారిజాత నరసింహగౌడ్ గత కొన్ని సంవత్సరాలుగా స్వచ్ఛంద కార్యక్రమాలు చేస్తున్నారు. వాటిలో కొన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు గత ఎనిమిది సంవత్సరాలుగా విద్యార్థుల వద్ద డబ్బులు వసూలు చేయకుండా స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవం రోజున అంతటి నరసింహ గౌడ్ తల్లిదండ్రులైన అంతటి సత్తమ్మ, అంతటి అచ్చయ్యల జ్ఞాపకార్థం వారి పేర్ల మీద విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేస్తున్నారు . కరోనా సమయంలో వెలిమినేడు గ్రామంలో ప్రతి ఇంటికి వేముల వీరేశం అందించిన కిట్టుని, కరోనా వచ్చిన ప్రతి ఒక్కరికి అందించడం జరిగినది. నేషనల్ హైవే నందు బాటసారులకు భోజన సదుపాయాలు కల్పించడం, పోలీస్ సిబ్బందికి భోజన సదుపాయాలు కల్పించడం, వెలిమినేడు గ్రామంలో ఆశా వర్కర్లకు, పేద ప్రజలకు, బియ్యం, కూరగాయలు ,నిత్యవసర సరుకులు పంచారు. వెలిమినేడు గ్రామంలో గత రెండు సంవత్సరాలుగా సుమారుగా 100 కుటుంబాలలో మరణించిన వారికి 5000 చొప్పున ఆర్థిక సహాయం చేశాను. ఈ ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుంది. వెలిమినేడులో దేవాలయాల దగ్గర అన్నదాన కార్యక్రమాలు, కోలాట బందాలకు చీరలు పంచడం జరిగింది. వెలిమినేడు గ్రామంలో ఎమ్మెల్యే వేముల వీరేశం ఆశీస్సులతో ప్రతి కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వర్తిస్తున్నాం. ఇంకా మునుముందు కూడా ఏ పేదవారికైనా సహాయం చేయడానికి ముందుంటామని అంతటి నరసింహ గౌడ్ అన్నారు.

వెలిమినేడు అభివృద్ధిలో సీపీఐ(ఎం) కీలక పాత్ర



- నవ తెలంగాణతో సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శి పంది నరేష్

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మండలం వెలిమినేడు గ్రామ అభివృద్ధిలో సీపీఐ(ఎం) కీలక పాత్ర పోషించింది. దాదాపు 27 సంవత్సరాలు గ్రామ పంచాయతీలో సీపీఐ(ఎం) సర్పంచ్ స్థానం కైవసం చేసుకొని పాలన సాగించింది. సీపీఐ(ఎం) హయాంలోనే జిల్లాలో ఉత్తమ గ్రామ పంచాయతిగా అభివృద్ధి చెందింది.

చిట్యాల మండలంలోనే మొట్టమొదటిగా మంచినీటి సరఫరా ప్రాజెక్టు ను వెలిమినేడులో నిర్మించారు. అదే విధంగా పేదల కోసం భూమిని పంచి ప్లాట్లుగా ఏర్పాటు చేసి బీసీ కాలనీ, ఎస్సీ కాలనీలో ఇండ్లను ఏర్పాటు చేశారు.. లింకు రోడ్లను ఏర్పాటు చేయించారు.

అదే విధంగా రైతులను కరెంట్ ఇబ్బందుల నుంచి బయట పడేసేందుకు సబ్ స్టేషన్ ను కూడా సీపీఎం హయాంలోనే ఏర్పాటు చేశారు. అదే విధంగా విద్య, వైద్యానికి ప్రాముఖ్యం ఇవ్వడం జరిగింది. పీహెచ్ సీని గ్రామానికి తీసుకురావడం జరిగింది. హైస్కూల్ లో అదనపు తరగతులను నిర్మించారు.

1992లోనే బొంతల చంద్రారెడ్డి సర్పంచ్‌గా ఉన్నప్పుడు ఇంటింటికి నల్లాను ఏర్పాటు చేయించి నీటిని అందించారు. నాడే భవిష్యత్ ను ఆలోచించి సీపీఐ(ఎం) పరిపాలనను కొనసాగించింది.

సీపీఐ(ఎం) పాలనలో బొంతల చంద్రారెడ్డి పాత్ర కీలకం. అదే విధంగా అధికారంలో లేకున్న ఉన్న ఎమ్మెల్యేలు, అధికారులతో సమన్వయం చేసుకుంటూ గ్రామ సమస్యలను పరిష్కరించుకోవడం జరిగింది. ఇలా సీపీఎం పార్టీ వెలిమినేడు అభివృద్ధిలో కీలక పాత్ర పోషించింది.

నకిరేకల్‌లో వీరేశం మార్క్ అభివృద్ధి

• నిమ్మమార్కెట్ ఏర్పాటుతో మంచిగుర్తింపు

నవతెలంగాణ-నకిరేకల్

ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని ప్రజల కోసం, వారి సంక్షేమం కోసం తాను ఎమ్మెల్యేగా పనిచేశానని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. జూన్ 1 ఆయన



పుట్టినరోజు సందర్భంగా నవ తెలంగాణతో మాట్లాడారు. తన పాలనా కాలంలో సంక్షేమం, అభివద్ధి ఈ రెండిటి కోసం సుమారు రూ.3800 కోట్లు నియోజకవర్గంలో ఖర్చు చేశారని తెలిపారు. తన కాలంలోనే నకిరేకల్ లో నిమ్మ మార్కెట్ ప్రారంభమైందన్నారు. దానివల్ల తెలంగాణలోనే నకిరేకల్ కు మంచి గుర్తింపు లభించిందన్నారు. స్థానికంగా జూనియర్ కళాశాల భవనంతో పాటు సబ్ రిజిస్టర్ కార్యాలయం ఏర్పాటు చేశానన్నారు. అలాగే పట్టణంలో మిని ట్యాంకు బండ్ నిర్మాణం జరిగిందన్నారు. మూసి ప్రాజెక్టును ఆధునికం చేయడంతో పాటుగా కాలువలను గట్టిపరిచామని ఆఖరి రైతుకు నీరు అందేలా కాలువల్ని తీర్చిదిద్దామన్నారు. అలాగే పిల్లాయిపల్లి, ధర్మారెడ్డి పల్లి కాలువ, బ్రాహ్మణ ప్రాజెక్టులకు రూ.200 కోట్లు కేటాయించి పనులు ప్రారంభించడం కూడా తన పాలన కాలంలోనే ప్రారంభమైందన్నారు. రూ. 17 లక్షలతో నకిరేకల్ పట్టణంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. చందుపట్ల పెద్ద చెరువు మిషన్ కాకతీయ లో భాగంగా అభివద్ధి కోసం రూ. రెండున్నర కోట్ల తో అభివద్ధి చేశామన్నారు. నకిరేకల్ ప్రభుత్వ ఆసుపత్రి అభివద్ధికి రూ. 36 లక్షలు మంజూరు చేశామని, నకరేకల్ పశువైద్యశాల నిర్మాణం కోసం రూ. 65 లక్షలు మంజూరు చేశామని తెలిపారు. అదేవిధంగా నకరేకల్ మండలంలో మండలాపురం, గోరింకలపల్లి, నోములలో గ్రామపంచాయతీ భవనాలకు రూ. 36 లక్షలు కేటాయించి నిర్మాణం చేసినట్లు తెలిపారు. ఒగోడు బ్రిడ్జి కోసం రూ. 50 లక్షలు నాబార్డ్ నిధులు కేటాయించి నిర్మాణ పనులు పూర్తి చేసామన్నారు. ఆర్ అండ్ బి నకిరేకల్ మూసి రోడ్డు డబుల్ రోడ్డు అభివద్ధి కోసం రూ. రెండు కోట్ల 50 లక్షలు, నకిరేకల్ టు తిప్పర్తి డబల్ రోడ్డు అభివద్ధికి రూ. 12 కోట్లు, నకిరేకల్ కడపర్తి రోడ్ అభివద్ధికి రూ. 90 లక్షలు ఏర్పాటు మంజూరు చేయించినట్లు తెలిపారు. 2014-15 మొదటి దశలో 15 చెరువులకు రూ .6 కోట్ల



78 లక్షలు, 2015- 16 రెండవ దశలో 21 చెరువులకు ఆరు కోట్ల 74 లక్షలు, 2016 -2017 మూడవ దశలో పది చెరువులకు రెండు కోట్ల ఏడు లక్షలు, 2017-18 నాలుగో దశలో రెండు చెరువులకు, రెండు చెక్ డ్యాములకు రు. మూడు కోట్ల ఐదు లక్షలు కేటాయించి పనులు పూర్తి చేయించామని తెలిపారు. 2023లో జరిగిన సార్వత్రిక శాసనసభ ఎన్నికలలో తనను అధిక మెజార్టీతో గెలిపించిన ప్రజలకు ఎల్లవేళలా రుణపడి ఉంటానన్నారు. వారి సంక్షేమం అభివద్ధి కోసం నిరంతరం పనిచేస్తానని, గతంలో పనిచేసిన మాదిరిగానే ప్రస్తుత ఎమ్మెల్యేగా కూడా అభివద్ధిలో నకిరేకల్ నియోజకవర్గాన్ని అగ్రగామిగా ఉంచుతానన్నారు.



వీరేశం సహకారంతో అభివృద్ధి పనులు

• మాజీ సర్పంచ్ కుంచం రమణమ్మ సోమయ్య

నవతెలంగాణ-నకిరేకల్

2015 డిసెంబర్ నుండి 2020 డిసెంబర్ వరకు తాను మండలంలోని నోముల గ్రామపంచాయతీ సర్పంచ్‌గా పనిచేశాను. నాడు ఎమ్మెల్యేగా పనిచేసిన వేముల వీరేశం సహకారంతో గ్రామంలో పలు అభివద్ధి



పనులు నిర్వహించాను. నాడు ఎంపీగా పనిచేసిన బూర నర్సయ్య గౌడ్ నిధులనుండి రూ. 20 లక్షలతో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టాను. అప్పటి మంత్రి జగదీశ్ రెడ్డి సహకారంతో రూ.10 లక్షలతో సిసి రోడ్లు, స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం సహకారంతో రూ.12 లక్షలతో గ్రామపంచాయతీ భవనం నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. క్యాడర్ తో కలిసి ఉండటం, ఉదయం బయలుదేరి సాయంకాలం ఇల్లు చేరేవరకు సొంత పనులు ఏమీ లేకుండా రాజకీయాలనే వ్యవసాయంగా నడుపుకున్న గొప్ప నాయకుడు వీరేశం. ఉద్దీపన కరోనా కష్టకాలంలో ప్రజలను ఆదుకున్న తీరు వల్ల ఉన్న జరిగిన శాసనసభ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలుపొందారు.





కరోనా కష్టకాలంలో వీరేశం సాయం

• మాజీ సర్పంచ్ పగడాల సైదులు, మోదినిగూడెం

నవతెలంగాణ-నకిరేకల్

ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా కష్టకాలంలో స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రజలకు ఆపన్నుడై నిలిచాడు. మనోధైర్యం ఉంటే కరోనా ఏమి చేయలేదని ప్రజలకు ధైర్యం చెప్పేందుకు ముందుకు వచ్చి కరోనా బాధితుల దగ్గరికి వెళ్లి నేరుగా ధైర్యాన్ని ప్రదర్శించిన నాయకుడు వీరేశం. తాను సర్పంచిగా ఎన్నో అభివద్ధి పనులు నిర్వహించా. వేముల వీరేశం ప్రోద్భలంతో పని చేశాను. ఆయన చూపించిన దారి లో తాను నడిచాను. నకిరే కల్ పట్టణంలో రైతులకు అందుబాటులో ఉండే విధంగా నిమ్మ మార్కెట్‌ను ఏర్పాటు చేశారు. విద్య వైద్య పరంగా నియోజకవర్గాన్ని అభివద్ధి చేశాడు. ప్రజా నాయకుడిగా ఎల్లకాలం ప్రజల గుండెల్లో నిలిచిపోతాడు.













ఆస్ట్రేలియాలో వీరేశం జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం జన్మదినోత్సవ వేడుకలను ఆస్ట్రేలియా దేశం కాలమానం ప్రకారం జూన్ 1 అర్ధరాత్రి 12 గంటలకు గాదగోని భగత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మెల్‌బోర్న్ సిటీలో వేముల వీరేశం టీం ఇన్ మెల్‌బోర్న్ సభ్యులు కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహించారు.ఈ వేడుకలలో టీం సభ్యులు ప్రమోద్‌రెడ్డి, వెంకటేష్, అడపాల నాగప్రసాద్, పవన్ కళ్యాణ్, సాయిరాం, రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.



2014లో ఎమ్మెల్యేగా గెలుపొందినప్పుడు చేసిన అభివృద్ధి పనులు

తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా 2009 నుండి ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాల్లో క్రియాశీలకంగా పాల్గొన్నారు. రాష్ట్ర సాధన అనంతరం 2014లో జరిగిన ఎన్నికల్లో టీఆర్ఎస్ నుండి ఎమ్మెల్యే గెలుపొందారు. శాసన సభ్యులుగా తన నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ప్రత్యేకంగా ఉండేలా చేయాలనే లక్ష్యంతో పనిచేశారు. రూ.3800 కోట్లతో నియోజకవర్గంలో ప్రభుత్వ పథకాలను అమలు చేసి నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యారు. నకిరేకల్ పట్టణకేంద్రంలో రైతుల చిరకాల వాంఛ అయిన నిమ్మమార్కెట్‌ను నిర్మించి తెలంగాణలోనే నకిరేకల్‌కు ప్రత్యేక గుర్తింపు వచ్చింది. తద్వారా ఈ ప్రాంత రైతుల మనస్సులను గెలిచారు. 10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థుల కోసం ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం నియోజకవర్గ కేంద్రంలో లేకపోవడం వెలితిగా ఉండటంతో అన్నిహంగులతో జూనియర్ కళాశాల నూతన భవనం నిర్మించారు. ఉన్నత పాఠశాలల్లో మౌలిక సదుపాయాల లోటు, సంపూర్ణంగా తరగతి గదులు లేకపోవడం గమనించి పూర్తి స్థాయిలో నూతన భవ నాన్ని నిర్మించి, ఉన్నత విద్యను బలో పేతం చేశారు. ప్రతి ఒక్కరూ కూడా ఈ పాఠశాలలో చదవాలనే కుతూహలం కలిగే విధంగా తీర్చి దిద్దారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటు చేశారు. రామన్నపేట, కట్టంగూర్, కేతెపల్లి మండలాల్లో మార్కె టింగ్ గోదాములను ఏర్పాటు చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో రోడ్ల నిర్మాణంలో ఎక్కడ కూడా వెనకడుగు వేయకుండా నిధులు మంజూరు చేయించు కొని అన్ని రంగాల్లో అభివృద్ధే లక్ష్యంగా పనిచేశారు.







